13th Jan, 2020

# డిజిటల్ ఇండియా కల సాకారం

● ప్రొఫెసరు రాజ కుమార్

**భువనేశ్వర్:** డిజిటల్ ఇండియా కల సాకారమవుతుందని దక్షత అభివృద్ధి అథారిటీ అధ్యక్షుడు సుబ్రత్ బాగ్చి అన్నారు. సంప్రదాయ విద్యాధిక్యత, మేధస్సుకు పరిమితం కాకుండా నేటి తరం ఐఐటీ విద్యార్థులు సృజనాత్మక చైతన్యంతో ముందుకుసాగడం అనివార్యమని పిలుపునిచ్చారు. స్థానిక ఐఐటీ క్యాంపస్‌లో 3 రోజుల ఏఆర్–వీఆర్ హ్యాక్‌థన్ కాంక్లేవ్ ఉత్సవ ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. లెర్న్–ఓ–లిటిల్, ఏఆర్ హబ్ జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుపొందాయి. ప్రథమ బహుమతి కింద రూ.50 వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.25 వేల నగదు పురస్కారం అందజేశారు. అనంతరం డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా అనుబంధ వాస్తవికత (ఏఆర్), సహజ వాస్తవికత (వీఆర్), కృత్రిమ మేధస్సు (ఏఐ), అంతర్జాల విషయాలు (ఐఓటీ), 5జీ సమాచార వ్యవస్థ పట్ల యువతరం ఉత్సాహం కనబరచాలని స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) డైరెక్టరు ప్రొఫెసరు ఆర్.వి.రాజకుమార్ తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో హ్యాక్‌థన్ సృజనాత్మకత, సాంకేతిక విస్తరణ భావాలను ప్రేరేపిస్తుందని ప్రముఖ వక్తలు ప్రోత్సహించారు.



ప్రథమ బహుమతి సాధించిన లెర్న్-ఓ-లిటిల్ జట్టు

paper.sakshi.com
Mon, 13 January 2020
https://epaper.sakshi.com/c/47933776